క్లుప్తంగా

సౌత్‌జోన్ క్రీడా పోటీలకు ఎంపిక



సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు ఎంపికైన ఉరవకొండ డిగ్రీ కళాశాల విద్యార్థులు

ఉరవకొండ: ఇటీవల అనంతపురంలో జరిగిన ఎస్కేయూ గ్రూప్–ఏ పోటీల్లో ఖోఖో విభాగంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు విజేతగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణ, పీడీ ప్రశాంత్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి సంవత్సరం బీకాం విద్యార్థులు సురేష్, భరత్‌కుమార్, జయరాములు, సెకెండ్ బీకాం చదువుతున్న శ్రీనివాసులు, రవి, దినేష్ ఈనెల 7 నుంచి కాకినాడలో ప్రారంభమయ్యే సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణజ్యోతి పాల్గొన్నారు.

బిల్లుల మంజూరులో జాప్యం చేయొద్దు

కూడేరు: గృహ నిర్మాణాల స్టేజ్‌ను బట్టి ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు అయ్యేలా చూడాలని హౌసింగ్ డీఈ హనుమప్ప, ఎంపీపీ నారాయణ రెడ్డి తదితరులు ఏఈ శేఖర్‌కు సూచించారు. బుధవారం చోళసముద్రం, జయపురం, పి.నారాయణపురం గ్రామాల్లో హౌసింగ్ డీఈ పర్యటించారు. నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

నేటి నుంచి ఆర్‌వైఎస్‌ఎల్ క్రికెట్ పోటీలు

రాయదుర్గంటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ యువనేత, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఆర్‌వైఎస్‌ఎల్ మండల స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. 5వ తేదీ నుంచి పట్టణంలోని కళాశాల మైదానంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కో–ఆర్డినేటర్లు ఓబ నాగరాజు, బషీర్ తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి ప్రభుత్వ విప్ కాపు, కాపు ప్రవీణ్ కుమార్‌రెడ్డి హాజరవుతారాన్నరు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని బోరంపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన రామాంజినమ్మ కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద రూ.10 వేల తక్షణ సాయాన్ని బుధవారం సర్పంచ్ శోభారాణి అందజేశారు. మిగిలిన మొత్తం త్వరలో నామినీ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి అనిల్, వెల్ఫేర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి, మహిళా పోలీస్ ముత్యాలమ్మ, గ్రామ నాయకుడు బలరాం పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కూడేరు: మండల పరిధిలోని కొర్రకోడులో గురువారం ఉదయం 9 గంటలకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

కళ్యాణదుర్గం: ఒంటిమిద్దిలో గురువారం ఉదయం 6:30 గంటలకు మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు.

కణేకల్లు: మండల కేంద్రంలోని సచివాలయం –3 పరిధిలో బస్టాండ్ కొట్టాలలో గురువారం ప్రభుత్వ విప్ కాపు ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ కేశవరెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో కొత్త పింఛన్ల పంపిణీ ఉంటుందని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు.

నేడు శెట్టూరుకు మంత్రి ఉషశ్రీచరణ్

శెట్టూరు: మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పర్యటిస్తారని ఎంపీపీ లక్ష్మీదేవి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గంగావతి ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించే పింఛన్ వారోత్సవాల్లో పాల్గొంటారన్నారు.

- పథకాలు బాగున్నాయి..
- సిఫార్సులు లేకుండా అందజేస్తున్నారు
- గడప గడపకూ మన ప్రభుత్వంలో లబ్ధిదారుల సంతోషం

జగనన్నను ఆశీర్వదిస్తాం



ఈ ఫొటోలో కనిపిస్తున్న మహిళ పేరు ఎం.తిప్పక్క. రాయదుర్గం మండలం బీఎస్ హళ్లి సచివాలయ పరిధిలోని రాయంపల్లిలో నివాసముంటున్నారు. గత ప్రభుత్వంలో ఈమె కుటుంబానికి పథకాలు అందలేదు. గత మూడున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రభుత్వ హయాంలో రూ.2 లక్షలు విలువ చేసే ఇంటి స్థలం, వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా రూ.1.17 లక్షలు, మొత్తం రూ.3.17 లక్షల లబ్ధి చేకూరింది. పథకాల ద్వారా పేదలకు సహాయం చేస్తున్న జగనన్నకు రుణపడి ఉంటామని తిప్పక్క చెబుతోంది.



రాయదుర్గం రూరల్: పథకాల బుక్‌లెట్లను అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు



కుందుర్పి: రుద్రంపల్లిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

రాయదుర్గం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేతృత్వంలో పథకాలు పారదర్శకంగా అందుతున్నాయి. ప్రజా సంక్షేమం నిత్యం పరితపిస్తున్న జగనన్నకు అండగా ఉంటామని లబ్ధిదారులు అన్నారు. బుధవారం మండలంలోని బీఎస్ హళ్లి (బానేపల్లి) పంచాయతీ పరిధిలో బొమ్మక్క పల్లి, రాయంపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బ్రోచర్లను లబ్ధిదారులకు అందజేశారు. సంక్షేమ సారథి వైఎస్ జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. మీ అందరి చల్లని దీవెనలతో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేస్తే సంక్షేమ పథకాల ద్వారా మరింత రెట్టింపు సొమ్ము మీ ఖాతాలో జమ అవుతుందని తెలియజేశారు. పచ్చ నాయకులు పచ్చ మీడియాను అడ్డుపెట్టుకుని అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. అయినా మీ ఆశీర్వాదాలు, దేవుడి దీవెనలు ఉన్నప్పుడు ఎవరెన్ని ఆరోపణలు చేసినా లెక్క చేయబోమన్నారు. అధికారంలోకి వస్తే సచివాలయ, వలంటీర్ వ్యవస్థ తీసివేస్తామని, తిరిగి జన్మభూమి కమిటీలు పెడతామని టీడీపీ నాయకులు ఇప్పటికే ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అలాంటి టీడీపీ అధికారంలోకి వస్తే ఇంటి ముంగిటకు సంక్షేమ ఫలాలు అందవని పేర్కొన్నారు.

వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలోని 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ విద్యావతి, సర్పంచ్ గొల్ల చంద్రకళ, ఎంపీటీసీ పాటిల్ లక్ష్మి, జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, బోర్‌వెల్ నాగిరెడ్డి, నాయకులు శివారెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, గిరి, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రాయంపల్లి నగేష్, రామాంజినేయులు, అంజి, బీఎస్ హళ్లి తిప్పేస్వామి, ఉడేగోళం పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, బసవరాజు, జయణ్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం..

కుందుర్పి: రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రుద్రంపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వృద్ధులు, వికలాంగులు, వింతువులు తదితర పింఛన్‌దారుల కోసం పింఛన్ సొమ్మును సీఎం రెండింతలు పెంచారన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అమలవుతున్న పథకాల తీరును వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశంలో ఎక్కడా అమలు కాని పథకాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయని తెలిపారు. ఓర్వలేని టీడీపీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను ఎప్పటికప్పుడూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు వేయడంతో పాటు ఎస్.మల్లాపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, వైస్ ఎంపీపీ బీజప్ప, సర్పంచ్ మహదేవమ్మ, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్, నాయకులు నరసింహులు, ఉమేష్, హనుమంతరాయుడు, వీరారెడ్డి, సన్నప్ప, నరేష్, నాగరాజు, శీనప్ప, కామన్న, బొమ్మలింగ, తిప్పేస్వామి, రామ్మూర్తి, మర్చంట్ గోపాల్, అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

పార్వతినగర్‌లో..

కళ్యాణదుర్గం: అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదించాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ప్రజలను కోరారు. బుధవారం పట్టణంలోని పార్వతినగర్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికీ వెళ్లి, అందుతున్న పథకాలపై ఆరా తీశారు. తాము రాజకీయాలు చేయమని, కులాలు, మతాలు చూడమని అర్హత ఉంటే చాలు పథకాలు అందిస్తామంటూ వివరించారు. సచివాలయంలో పని చేసే ఉద్యోగులు, వలంటీర్లకు గ్రామంలోని ప్రతి కుటుంబం గురించి తెలిసి ఉండాలన్నారు. గడప గడపలో వచ్చే ఆయా విభాగాల గ్రీవెన్స్‌ను తప్పనిసరిగా రికార్డులో నమోదు చేయాలన్నారు. అర్హులుగా ఉండి నేటికీ పథకాలు అందని వారి వివరాలు నమోదు చేసుకుని సచివాలయంలో గ్రీవెన్స్‌ను రైజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయంఫణి, మార్కెట్ యార్డు కమిటీ చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, కౌన్సిలర్లు సురేష్, అర్చన, కో–ఆప్షన్ సభ్యుడు అప్జల్, నాయకులు సుధీర్, మాజీ మండల కన్వీనర్ తిరుమల వెంకటేశులు, వైస్ ఎంపీపీ కాంతమ్మ, వన్నూరుస్వామి, షేక్షావలి, దివ్య, ఆంజనేయులు, ఉమేష్, మారుతి, ఉమాపతి, బాలా సోము, కిరీటి యాదవ్, జోసెఫ్ కిశోర్ పాల్గొన్నారు.

ఈ–క్రాప్ బుకింగ్ చేయాలి

రాయదుర్గం రూరల్: ప్రస్తుత రబీలో వ్యవసాయ బోరుబావుల కింద సాగు చేస్తున్న పంటలను తప్పనిసరిగా ఈ–క్రాప్ బుకింగ్ చేయాలని ఏడీఏ లక్ష్మానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని 74 ఉడేగోళం రైత భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. గ్రామంలో సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏఓలు, రైతు భరోసా కేంద్రం సిబ్బందికి సూచనలిచ్చారు. పీఎం కిసాన్‌కు ఈ–కేవైసీ చేయించుకోని రైతులతో ఈ–కేవైసీ చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏఓ మహేంద్ర పాల్గొన్నారు.

చీకులగురికిలో కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి పర్యటన

ఉరవకొండ: విడపనకల్లు మండలం చీకులగురికిలో ఓట్లు తొలగించారని గత యేడాది అక్టోబర్‌లో పలువురు ఫిర్యాదు చేయడంతో బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి అవినాష్ కుమార్ విచారణ చేపట్టారు. గ్రామ బీఎల్‌ఓలను అడిగి, పలు వివరాలను సేకరించారు. విచారణ పూర్తయిందని, నివేదికను కేంద్ర ఎన్నికల అధికారికి అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



మంత్రి ఉషశ్రీచరణ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

కంబదూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాగిస్తున్న ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులై మండలంలోని రాళ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం టీడీపీకి చెందిన మెంబర్ మారెప్ప, లక్ష్మీనారాయణ, రామన్న, నవారప్పకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో రాళ్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదెప్ప, శ్యామంత్‌రెడ్డి, గంగాధర్, మారెన్న, మారాజు, రాజన్న, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కళ్యాణదుర్గం: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నూతన డైరీ, క్యాలెండర్లను స్థానిక ఏపీయూఎస్ నాయకుడు రాఘవేంద్ర గుప్తా స్వగృహంలో బుధవారం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నరహరి, దొణస్వామి, పవన్, ఉమామహేష్, విజయభాస్కర్, విజయ సింహా, సౌందర్య, కృష్ణవేణి పాల్గొన్నారు.

సజావుగా వాహనాల వేలం

కళ్యాణదుర్గం రూరల్: వివిధ కేసుల్లో పట్టుబడిన 19 వాహనాలను బుధవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలం వేశారు. జీఎస్టీ పోనూ ప్రభుత్వానికి రూ.12,79,120 ఆదాయం సమకూరినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్, సెబ్ సీఐ లక్ష్మణరావు, ఎస్‌ఐ సుధాకర్ తెలిపారు.

కేజీబీవీలో ఇంగ్లిష్ అధ్యాపకురాలి పోస్టు ఖాళీ

గుమ్మఘట్ట: బీటీపీ గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాలలో ఇంగ్లిష్ అధ్యాపకురాలి పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ షబానా బేగం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఏ, బీఈడీ విద్యార్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

బొమ్మనహాళ్: మండల పరిధిలోని శ్రీధరఘట్ట గ్రామ శివారులో బుధవారం పేకాట సావరంపై దాడులు నిర్వహించినట్లు ఎస్‌ఐ శివ తెలిపారు. గ్రామానికి చెందిన 6 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.28,500 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అంధులకు మార్గదర్శి 'లూయీ బ్రెయిలీ'

కూడేరు: లూయీ బ్రెయిలీ ఆరు చుక్కలతో లిపిని కనుగొని అంధులకు మార్గదర్శకుడిగా నిలిచారని సహిత విద్య జిల్లా అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ షమ్మా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అవసరాల గల పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. చాలామంది బ్రెయిలీ లిపిని నేర్చుకుని ఉద్యోగాలు స్థిరపడ్డారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఐఈఆర్టీలు మస్తానయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో విజయమే లక్ష్యం

ఉరవకొండ/ఉరవకొండ రూరల్/వజ్రకరూరు: 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలని, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి విశ్వేశ్వరరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నియోజకవర్గ పరిశీలకులు, చిత్తూరు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఉరవకొండ పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో ఉరవకొండ, ఉరవకొండ రూరల్, వజ్రకరూరు మండలాల సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఉరవకొండ పట్టణ అధ్యక్షుడు బ్యాంక్ ఓబులేసు అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి పార్టీ నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసులు మాట్లాడారు. పట్టణంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి ప్రతి గ్రామంలో జరిగిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోవు ఎన్నికల్లో 175 స్థానాలు కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని వెల్లడించారు. ఇందులో మొదట కుప్పం స్థానం వైఎస్సార్‌సీపీ ఖాతాలో వేసుకుంటామన్నారు. సీఎం జగనన్న బీసీలకు పెద్దపీట వేసి, ఎన్నో పదవులు ఇచ్చి గౌరవం దక్కేలా చేశారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య తెలిపారు. సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి వలంటీరు, సచివాలయ వ్యవస్థ రెండు కళ్లు అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నరేళ్లు అవుతున్నా ఎక్కడా ప్రజల్లో వ్యతిరేకత లేదన్నారు. ఎమ్మెల్యే కేశవ్ కుడా ప్రజల్లోకి రావడానికి భయపడుతున్నారన్నారు. పేదలకు జగన్ పరిపాలన ఒక వరంలాంటిదన్నారు. వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే కొండంత బలం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరుతున్న విషయాన్ని ప్రజలకు గుర్తుచేసి పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలని వలంటీర్లకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఉరవకొండ నుంచి ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, పార్టీ నాయకులు బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, షేక్షావలి, సలీం, అసీఫ్, మీరంబాషా, ఈడిగ ప్రసాద్, వన్నూర్‌సాబ్, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్, మహేష్, ఎంసీ నాగభూషణం, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. ఉరవకొండ రూరల్ నుంచి పట్టణ అధ్యక్షుడు ఓబులేసు, పీఏసీఎస్ చైర్మన్ తేజోనాథ్, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు గోవిందు, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్, నాయకులు సుంకన్న, ఓబన్న, వసంతమ్మ, ధనుంజయ, నాగప్ప, సర్పంచ్‌లు వంశీ, యోగేందర్, శ్రీరాములు, నాగరాజు, సిద్దార్థ, వెంకటేశులు, ఎంపీటీసీలు ఈశ్వర్, వెంకటేశులు, ఓబన్న పాల్గొన్నారు. వజ్రకరూరు నుంచి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, అధికార ప్రతినిధి సీపీ వీరన్న, సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీ సుశీలారాణి, సుంకమ్మ, బీసీ సెల్ కార్యదర్శి రమేష్, మార్కెట్ యార్డు కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, మండల కార్యదర్శి రాజు, సర్పంచులు మోనాలిసా, ఉమామహేశ్వరి, కమలమ్మ, శివాజీనాయక్, శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతిబాయి, సురేంద్ర, సుంకులమ్మ, జగదీష్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



సమావేశానికి హాజరైన సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు

వరి దిగుబడులపై టెస్ట్ హార్వెస్టింగ్

కణేకల్లు: మండల కేంద్రంలోని వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రంలో సాగు చేసిన వరిలో బుధవారం డీడీఏ మద్దిలేటి, ఏడీఏ రవి నేతృత్వంలో టెస్ట్ హార్వెస్టింగ్ (పంట దిగుబడి) ప్రయోగాలు జరిగాయి. ఎస్ఎస్ఎంఎఫ్ ఫారంలో 72.50 ఎకరాల్లో బీపీటీ–5204 రకం వరి సాగు చేయగా ఈ ఫారంలో 14 చోట్ల నిబంధనల మేరకు టెస్ట్ హార్వెస్టింగ్ చేశారు. ఇందులో హెక్టారుకు 52 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లు డీడీఏ తెలిపారు. పీడీడీఎఫ్ ఫారంలో 42 ఎకరాల్లో బీపీటీ–5204 రకం వరి సాగు చేయగా 8 చోట్ల చేపట్టిన ప్రయోగాల్లో హెక్టారుకు 36 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. పీడీడీఎఫ్ ఫారంలో మిగిలిన 25.5 ఎకరాల్లో ఎన్‌డీఎల్ఆర్–7 వరి రకం సాగు చేసి 6 చోట్ల ప్రయోగాలు చేపడితే హెక్టారుకు 42 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లు పేర్కొన్నారు.

ఆర్థిక వనరులు పెంపొందించాలి

కళ్యాణదుర్గం రూరల్: గ్రామ పంచాయతీల్లో సొంత ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలని డీఎల్‌డీఓ శంకర్ సూచించారు. బుధవారం డీఎల్‌డీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన, సచివాలయాల్లో సేవలు పెంచాలన్నారు. సిబ్బంది హాజరు మెరుగుపరచాలని సూచించారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో గుర్తించిన పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఆధార్ కేంద్రాల ఏర్పాటు, ఇంకా ఎదురతున్న సమస్యలపై ఒక్కొకటిగా సమీక్షించారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి



శెట్టూరు: మాట్లాడుతున్న ఏడీఏ యల్లప్ప

శెట్టూరు: పంటల సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ఏడీఏ యల్లప్ప, ఎంపీపీ లక్ష్మీదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్బీకేలో రబీలో మేలైన వ్యవసాయ పద్ధతులు, పంటల సాగుపై రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వేరుశనగ, మిర్చి, మొక్కజొన్న, పండ్ల తోటలకు ఆశించే చీడపీడలు, నివారణ పద్ధతులపై వివరించారు. అనంతరం అయ్యగార్లపల్లిలో పొలంబడి నిర్వహించారు. క్షేత్రస్థాయిలో వేరుశనగ పంటను పరిశీలించి, పంట సాగు, తెగుళ్ల, నీటి తడులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ సెంటర్ శాస్త్రవేత్తలు శంకర్‌లాల్ నాయక్, శ్రీనివాసులు, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ఏఓ సంధ్య కుమారి, ఏఈఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: పెట్టుబడి లేని వ్యవసాయం లాభదాయకమని వ్యవసాయాధికారులు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పాలవాయి వద్ద జెడ్‌బీఎన్ఎఫ్ (పెట్టుబడిలేని వ్యవసాయం) కింద సాగు చేసిన పంటలను జిల్లా రిసోర్స్ సెంటర్ ఏఓలు శ్రీనివాసులు, ప్రవీణ్‌రెడ్డి, స్థానిక కేవీకే శాస్త్రవేత్త రామయ్య, ఏఓ జగదీష్ బాబు పరిశీలించారు. రసాయనిక మందులకు స్వస్తి పలికి, ప్రకృతి సిద్ధంగా లభించే వనరులు, కషాయాలతో పంటలు సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, వీహెచ్ఏ రమాదేవి పాల్గొన్నారు.

వేంకటరమణుడి ఆలయాన్ని అభివృద్ధి చేయండి

రాయదుర్గం: పట్టణంలోని ప్రసన్న వేంకటరమణుడి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి కాపు భారతి రెండు రోజుల క్రితం టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని కోరిన విషయం తెలిసిందే. టీటీడీ ఈఈ మనోహర్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం ఆలయాన్ని ఇంజినీరింగ్ అధికారులు సందర్శించారు. విప్ కాపు వారితో సమావేశమై ఆలయంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. 15వ శతాబ్దం, విజయనగర రాజుల కాలంలో నిర్మితమైన ఈ ఆలయం టీటీడీ శిథిలాలు తలిచేలా కొన్ని పోలికలు ఉన్నాయన్నారు. ఆలయం చుట్టూ శిథిల దశకు చేరిన ప్రహరీ, దెబ్బతిన్న ఫ్లోరింగ్, కోట ముఖ ద్వారం, రెండు పక్కల కొత్త ఆర్చ్, ఇతర మరమ్మతులకు కొలతలు తీశారు. వీటన్నింటికీ అవసరమయ్యేలా డీపీఆర్ చేపట్టి, నిధుల మంజూరుకు కృషి చేయాలని విప్ కాపు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ చైర్‌పర్సన్ కాపు భారతి, ఆలయ కమిటీ చైర్మన్ పాలా క్షిరెడ్డి, ఈఓ నరసింహారెడ్డి, టీటీడీ జేఈ దివాకర్, క్లాస్–1 కాంట్రాక్టర్ సత్యనారాయణ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముస్తాక్ పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించాలి

కూడేరు: విద్యుత్ మొండి బకాయిలు చెల్లించకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని ఏపీఎస్‌పీడీసీఎల్ సీనియర్ అకౌంట్ ఆఫీసర్స్ బాలాజీ వెంకటేష్, అరుణిమ తెలిపారు.బుధవారం మండలంలో పలు గ్రామాల్లో వారు పర్యటించారు. మొండి బకాయిలున్న విద్యుత్ వినియోగదారుల వద్దకు వెళ్లి బకాయిలు వసూలు చేశారు. బిల్లులు చెల్లించని గృహాలు, దుకాణాల కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ రాజశేఖర్, ఏఏఓ జయరాం తదితరులు పాల్గొన్నారు.

'బాబు'వి చేతగాని మాటలు

- విప్ కాపు రామచంద్రారెడ్డి



రాయదుర్గం: నూతన పింఛన్లు అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: టీడీపీని గెలిపిస్తే.. ఇంటికో ఉద్యోగం, రూ.2 కే 20 లీటర్ల మినరల్ తాగునీరు, అక్కచెల్లెమ్మలందరికీ ఉచితంగా సెల్‌ఫోన్లు, ఇలా చేతగాని అబద్ధపు హామీలిచ్చి అధికారం చేపట్టాక మోసం చేసిన ద్రోహి చంద్రబాబు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విరుచుకుపడ్డారు. బుధవారం పట్టణంలోని శాంతినగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఎంపీపీ విద్యావతి, పట్టణ కన్వీనర్ ముస్తాక్, నాయకుడు పొరాళ్ల శివతో కలసి అర్బన్, రూరల్ పరిధిలోని కొత్తగా మంజూరైన వారికీ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు లాగా 2019 ఎన్నికల్లో సీఎం జగన్ కూడా హామీలిచ్చారని, కరోనా లాంటి విపత్తు ఎదురైనా మాట తప్పకుండా మూడున్నరేళ్ల వ్యవధిలో 98.44 శాతం హామీలు నెరవేర్చారన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి టీడీపీ నాయకులు ఓర్వలేక దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విప్ కాపు ఆరోపించారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు హయాంలో రాయదుర్గాన్ని అన్ని విధాలా నాశనం చేశారన్నారు. నీరు–చెట్టు లాంటి పథకాలతో దోపిడీ చేశారన్నారు. అనంతరం పట్టణంలోని 10వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.20 లక్షలతో మూడు సీసీ రోడ్ల నిర్మాణాలకు వార్డు కౌన్సిలర్ ఏటూరి అనితతో కలసి భూమిపూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ చైర్మెన్లు వలీబాషా, శ్రీనివాస్ యాద్, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, మెప్మా నారాయణరెడ్డి, ఎంపీడీఓ కొండన్న తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు

గుమ్మఘట్ట: పేదల జీవితాల్లో వెలుగులు నింపి, వారి ముఖాల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రెవెన్యూ కార్యాలయ ఆవరణలో నూతనంగా పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ, వార్డు వలంటీర్లను నియమించి, ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో సంక్షేమ పథకాలను నిలిపివేయకుండా నిర్విరామంగా అందించారన్నారు. ప్రజలు జగన్‌కు అండగా ఉంటూ.. ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భవాని, ఎంపీడీఓ శ్రీనివాసులు, జెడ్పీటీసీ సభ్యుడు మహేష్, మండల కన్వీనర్ మంజునాథ, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, కాంట్రాక్టర్లు సత్యనారాయణ రెడ్డి, కాంతారెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, వైస్ ఎంపీపీలు రామకృష్ణారెడ్డి, జయమ్మ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని సచివాలయం–2లో సర్పంచ్ సాలిబాయి అధ్యక్షతన 20 మంది లబ్ధిదారులకు పార్టీ మండల కన్వీనర్, మండల అగ్రిబోర్డు చైర్మన్ శ్రీనివాస్, తదితరులు పింఛన్ సొమ్ము అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు సుబాంజీరావు, దేవేంద్ర, సుధాకర్ నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు పురుషోత్తం రాజు, తిమ్మారెడ్డి, తిప్పేస్వామి నాయక్, సుంకానాయక్, రాము, తిమ్మన్న పాల్గొన్నారు.

వజ్రకరూరు: రాగులపాడు సచివాలయంలో సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి ఉపసర్పంచు రామాంజినేయులు, ఎంపీటీసీ తిమ్మారెడ్డి పింఛన్ లబ్ధిదారులతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.